క్లుప్తంగా

చైర్మన్ పదవిని రూరల్ మండలానికే కేటాయించాలి

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఆదిలాబాద్ రూరల్ మండలానికి చెందిన వ్యక్తికే కేటాయించాలని మాజీ వైస్ ఎంపీపీ, ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) డివిజన్ అధ్యక్షుడు జంగు పటేల్ డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇతర మండలాలకు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ అధిష్టానం, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఆలోచించాలని కోరారు.

పాఠశాలకు మ్యాట్లు విరాళం

తాంసి: మండలంలోని పాలోది ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థులు గురువారం మ్యాట్లను విరాళంగా అందజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో విభిన్న వాతావరణ పరిస్థితి, విపరీతమైన చలి వలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 1990–91 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు పాలోది పాఠశాలకు మ్యాట్లు విరాళంగా ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు రామగిరి శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతి విజయవంతం చేయండి

ఆదిలాబాద్‌రూరల్: భారతదేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని విజయవంతం చేయాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో మాట్లాడారు. ఈనెల 3న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలు, బహుజన కుల సంఘాలు, మాలీ కులస్తులు ఈ వేడుకలు నిర్వహించాలని కోరారు. మాలీ మహా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో గల పూలే దంపతుల విగ్రహాల ఎదుట ఉదయం 8 గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం తలమడుగు మండలం సుంకిడి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం జయంతి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కిన్వాట్ మాజీ ఎమ్మెల్యే మృతికి సంతాపం

కైలాస్‌నగర్: మహారాష్ట్రలోని కిన్వాట్ మాజీ ఎమ్మెల్యే ప్రదీప్ నాయక్ మృతిపట్ల మాజీ మంత్రి జోగు రామన్న సంతాపం వ్యక్తం చేశారు. గురువారం కిన్వాట్‌కు చేరుకుని ప్రదీప్ నాయక్ మృతదేహానికి పూలమాలలేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరడిగొండ: మండల పరిధిలోని ఫీడర్ల సమీపంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ నాగేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నేరడిగొండ మండలం, బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద విద్యుత్ మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, విని యోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పరామర్శ

నేరడిగొండ: మాజీ సర్పంచ్ ఏలేటి రాజేశ్వర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అల్లోల మురళీధర్ రెడ్డి బాధిత కుటుంబసభ్యులను గురువారం పరామర్శించారు. ఆయన మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గుడాల అనీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ



మాట్లాడుతున్న పీహెచ్‌సీ వైద్యాధికారి

ఆదిలాబాద్‌రూరల్: భారతి మల్టీపర్పస్ ఆరోగ్య కార్యకర్తలకు గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సర్ఫరాజ్ మాట్లాడుతూ గత నెల నుంచి మూడు నెలల పాటు అంకోలి పీహెచ్‌సీకి 35 మంది శిక్షణకు రావడం జరిగిందన్నారు. వారికి 10 సెంటర్లకు ముగ్గురు చొప్పున నెల రోజులు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం వారికి సబ్‌సెంటర్ మార్చడం, వారు నెలరోజుల పాటు ఏమి నేర్చుకున్నారో అడగడం జరిగిందన్నారు., కార్యక్రమంలో ఆరోగ్య పరిరక్షకులు బొమ్మెత సుభాష్, హెల్త్ సూపర్‌వైజర్ శకుంతల, తదితరులు పాల్గొన్నారు.

ఆటలకు దూరం..!

- కళాశాలల్లో వేధిస్తున్న పీడీల కొరత
- నియమించాలని విద్యార్థుల విన్నపం



తలమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల

తలమడుగు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విశాలమైన మైదానం ఉన్నప్పటికీ ఆ స్థాయిలో క్రీడలు ఆడించడం లేదు. ఆటలు ఆడించాల్సిన ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) లేకపోవడమే. విద్యార్థులకు విశ్రాంతి సమయంలో లేదంటే, తరగతి లేని సమయంలో ఆటలు ఆడాలంటే వీలు పడడం లేదు. పదో తరగతి వరకు క్రీడల్లో ఉత్తమంగా రాణించిన, విద్యార్థులు కళాశాలకు వచ్చే సరికి ఆటలు పూర్తిగా మర్చిపోవాల్సిన పరిస్థితి. ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. కళాశాలలో దాదాపు 78,000 మంది విద్యార్థులు చదువుతున్నారు. 13 కళాశాలలో ఒక్క ఫిజికల్ డైరెక్టర్ లేరు. అన్ని కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో తాంసి, తలమడుగు, బేల, బోథ్, నేరడిగొండ, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మహిళా కళాశాల బాలుర కళాశాలలు ఉన్నాయి. అలాగే కొత్తగా కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారు. ఏ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ లేడు.

అండర్ 19 ఎస్‌జీఎఫ్‌కు నిర్వహణ భారం

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సరిపడా ఫిజికల్ డైరెక్టర్ లేకపోవడంతో ప్రతీ ఏడాది నిర్వహించే అండర్–19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల నిర్వహణపై ప్రభావం పడుతుంది. అండర్– 19లో విద్యార్థులు రాణించలేకపోతున్నారు. ప్రభుత్వ ఈ ఏడాది సీఎం కప్ పేరుతో క్రీడ పోటీలు నిర్వహించింది. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఇంటర్‌లో మాత్రం క్రీడ పోటీల్లో రాణించలేక పోతున్నారు. జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ నియమకం చేపడితే, విద్యార్థులు క్రీడల్లో రాణిస్తారని ఆయా క్రీడాకారుల సంఘం ప్రతినిధులు అంటున్నారు. ప్రతీ ఏటా క్రాంటాక్ట్ పద్ధతిలో అధ్యాపకులను నియమిస్తున్నారు. అలాగే కళాశాలలో కంటాక్ట్ పద్ధతిలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టులను కూడా ప్రభుత్వ నియమిస్తే కనీసం ప్రతిభవంతులకు ఉపాధి దొరుకుంది. విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది.

ఆటలు ఆడాలని ఉంది

ఆటలు ఆడించేవారు లేక పోవడంతో ఆడలేక పోతున్నాం. పాఠశాలల్లో క్రీడలు ఎంతో ఆసక్తిగా ఆడటం జరిగింది. కానీ కళాశాలకు వచ్చేసరికి ఆడించేవారు లేరు. క్రీడలు ఆడాలని ఎంతో ఇష్టం ఉన్నప్పటికీ ఆడించేవారు లేక దూరం కావాల్సి వస్తుంది. కనీసం కాంటాక్ట్ పద్ధతిలోనైనా ఉన్నాతాధికారులు పీడీలను నియమించాలి.

– శృతి, ఇంటర్ విద్యార్థి

విద్యా కమిషనర్‌కు విన్నవించాం

ఆదిలాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని పోస్టుల్లో పీడీల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎక్కడా కూడా సరిపడా పీడీలు లేరు. పాఠశాల స్థాయిలో అండర్– 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో రాణించే క్రీడాకారులు. కళాశాల అండర్– 19 స్థాయిలో రాణించలేకపోతున్నారు. ఈ విషయాన్ని గతంలో ఇంటర్ విద్య శాఖ కమిషనర్‌కు విన్నవించడం జరిగింది.

– రవీందర్, డీఐఈవో

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఉట్నూర్‌రూరల్: అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ క్యాంప్ కార్యాలయంలో అన్ని మండలాల ఎంపీడీవో, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా 2023 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులతో పాటు కొనసాగుతున్న పనులపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్లవేళలా ప్రజా క్షేత్రంలో ఉంటూ బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. సమావేశంలో ఆయా మండలాల ఎంపీడీవోలు రమాకాంత్, భాస్కర్, శశికళ, రాంప్రసాద్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

పరిహారం అందజేత..

మండలంలోని వంకతుమ్మ (బి) గ్రామంలో ఇటీవల పెద్దపులి దాడిలో రైతు చహకటి జంగుకు చెందిన ఆవు మృతి చెందింది. ఈ మేరకు బాధిత రైతుకు రూ. 40 వేల నష్టపరిహార చెక్కును ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు గురువారం అందజేశారు. కార్యక్రమంలో బీర్సాయిపేట ఎఫ్ఆర్‌వో అరుణ, కవ్వాల్ టైగర్ జోన్ డిప్యూటీ రేంజ్ సీతారాం, బీట్ అధికారులు కోసేరావు, రాజ్‌కుమార పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు

మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయాన్ని గురువారం ఎమ్మెల్యే సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు అయ్యప్ప దీక్షపరులు ఎమ్మెల్యేను సన్మానించారు. స్వాములతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐటీడీఏ ఈఈ భీంరావు, ప్రభాకర్ రెడ్డి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

ఇచ్చోడ: మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ గురువారం నేరడిగొండ మండల కేంద్రంలోని నివాసంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సీఎంఆర్‌ఎఫ్ నిధులు మంజూరు అవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, గాడ్గే సుభాష్, పాండురంగ్, గణేష్, సాబీర్, దినేష్, పాల్గొన్నారు.

బీడీ కార్మికులతో ముచ్చటించిన ఎమ్మెల్యే

నేరడిగొండ: మండలంలోని కుమారి గ్రామంలో గురువారం పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గ్రామంలో బీడీలు చేస్తున్న కార్మికులతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా బీడీ కార్మికులు మాట్లాడుతూ తమకు రూ.4వేల పింఛన్ రావడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పింఛన్ వచ్చే విధంగా చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

శుభాకాంక్షల వెల్లువ

బోథ్: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు మండలానికి చెందిన నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపారు. నేరడిగొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

నేరడిగొండ: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని కుప్టి గ్రామంలో గల కేసీఆర్ పార్కులో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నూతన సంవత్సరం కేసీఆర్ పార్కులో మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. కుమారి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కమలాకర్ రెడ్డిని పరామర్శించారు.

సాగునీటి వసతి కల్పించాలి



ఎమ్మెల్యేను కలిసిన దళితబస్తీ లబ్ధిదారులు

తాంసి: దళితబస్తీ పథకంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన భూములకు సాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని లబ్ధిదారులు గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కోరారు. భీంపూర్ మండలంలో పిప్పల్ కోటి గ్రామ దళితబస్తీ లబ్ధిదారులు నేరడిగొండలోని ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. 52 మందికి ప్రభుత్వం భూములు ఇచ్చిందన్నారు. భూములకు సాగునీటి కోసం బోరుబావులు, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. రోడ్డు సౌకర్యంతో పాటు సాగుకు యోగ్యంగా లేని భూములను అభివృద్ధి చేయాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూముల అభివృద్ధికి చర్యలు చేపడుతామన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నిరవధిక సమ్మెలో పాల్గొన్న కార్మికులు



మాట్లాడుతున్న విలాస్

ఇచ్చోడ: సివిల్ సప్లయ్ కార్మికులు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదాం ఎదుట నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం గతంలో ఒప్పందం కుదుర్చుకున్న జీవోను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. సివిల్ సప్లయ్‌లో పనిచేసే కార్మికులు స్వీపర్లకు బీమా పథకం అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలు చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమ్మెల్లో మండల కార్యదర్శి కల్లెపెల్లి గంగయ్య, కార్మికులు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలో సివిల్ సప్లయ్ కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారు. గురువారం మండల కేంద్రంలో టెంట్ వేసుకుని దీక్షలో కూర్చున్నారు. రాష్ట్ర కమిషనర్‌తో హమాలీల మధ్య కుదిరిన రేట్లను అమలు చేయాలని, క్వింటాలుకు రూ.26 నుంచి రూ. 29కి పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటిని ఏరియర్స్ రూపంలో అందించాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు, స్వీపర్లకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.

కార్యవర్గం ఎన్నిక



బోథ్: సమావేశమైన సెర్ప్ ఉద్యోగులు

నేరడిగొండ: మండలంలోని కుమారి గ్రామాభివృద్ధి కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా బిక్క గంగాధర్, వైస్ చైర్మన్‌గా జెల్ల భోజన్న, భూతి తులసి దాస్, క్యాషియర్‌గా దుర్తి భీమ్ రాజు గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించారు.

బోథ్: బోథ్ మండల వీవోఏ కార్యవర్గాన్ని గురువారం బోథ్ మార్కెట్ కమిటీ ఆవరణలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్. స్వామి, కార్యదర్శిగా శ్రీ నివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా స్వప్న, కోశాధికారి గా రంజిత్ కుమార్, సహాయ కార్యదర్శిగా మధుసూదన్, సొనాల మండల అధ్యక్షుడిగా పవార్ శ్యాంరావ్, కార్యదర్శిగా బత్తుల రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాణిక్ రావ్, సహాయ కార్యదర్శిగా సంగ్రామ్, కోశాధికారిగా నాగరాణిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీ వోఏలను ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

టీపీయూఎస్..

కై లాస్‌నగర్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) జైనథ్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జరిగిన సమావేశంలో సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్లు జిల్లా అధ్యక్షుడు సునీల్ చౌహాన్ తెలిపారు. అధ్యక్షుడిగా గోక గోమంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బానోత్ గోపిచంద్, ఉపాధ్యక్షుడిగా పుట్టపాక నారా యణ, ఆర్థిక కార్యదర్శిగా ఆత్రం సతీష్, కార్యదర్శి గా విలాస్, మహిళ కార్యదర్శిగా బబితలు ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

సన్మానం

కైలాస్‌నగర్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం జిల్లా ట్రెజరీ శాఖ అధికారులు హరిక, నరేశ్, నవీన్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను అందజేసి పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. నాయకులు ఎస్.శశికాంత్, దయాకర్ రెడ్డి, జగన్ మోహన్, బాపురావ్, దేవిదాస్, రాజవర్ధన్, ఉమా కాంత్, జిలానీ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యోగా చేస్తున్న విద్యార్థినులు

బోథ్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ ఉర్దూ పాఠశాలలో గురువారం ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా యోగా శిక్షకురాలు మునిగెల యోగిత విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు యోగా ప్రాముఖ్యత వివరించారు. ప్రతీ రోజు యోగా చేయడం సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

కైలాస్‌నగర్(జైనథ్): పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం జైనథ్ మండల కేంద్రంలో తహసీల్దార్ శ్యాంసుందర్, డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరీ, ఎంఈవో శ్రీనివాస్, సీఐ సాయినాథ్, ఎస్సై పురుషోత్తం చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్ము కృష్ణకుమార్, తిరతోపు నరసింహస్వామి, రావుత్ రవీందర్ పాల్గొన్నారు.

నేరడిగొండ: పీఆర్టీయూ టీఎస్ నూతన క్యాలెండర్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. నాయకులు కటుకూరి గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, బిక్కులాల్, తానాజీ, మల్లీశ్వరి, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: ఆదిలాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మండల కేంద్రంలోని ఆయన నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈవో కిషన్ గుప్తా గురువారం ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు భూమన్న, ఉపాధ్యాయులు భగత్ బాపురావ్, రమేశ్, చంపత్, జగన్, చందన్‌బాబు, మహేందర్, లక్కం విజయ్‌శేఖర్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గురువారం టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఎంఈవో బిక్కుసింగ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేశ్‌జోషి, రాజేందర్, శ్యాంసుందర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జగదాంబ జాతర ప్రారంభం

బోథ్: మండలంలోని పార్డి(బి) గ్రామ పంచాయతీ పరిధిలోని దేవుల్ నాయక్‌తండా గ్రామంలో శుక్రవారం నుంచి జగదాంబ జాతర ప్రారంభం కానుంది. ఈమేరకు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ప్రజలు పెద్ద మొత్తంలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీపీఎల్ విజేత క్రికెట్ కింగ్



కప్ అందజేస్తున్న ఎస్సై ప్రవీణ్ కుమార్

బోథ్: బోథ్ ప్రీమియర్ లీగ్ (బీపిఎల్) విజేతగా క్రికెట్ కింగ్ జట్టు నిలిచింది. గురువారం క్రికెట్ కింగ్, ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్‌ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో క్రికెట్ కింగ్ జట్టు ఆరు పరుగుల తేడాతో గెలిచింది. నిర్ణీత పది ఓవర్లలో క్రికెట్ కింగ్ జట్టు ఐదు వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ జట్టు పది ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది. ప్రీమియర్ లీగ్ అత్యుత్తమ బౌలర్‌గా అంకిత్, అత్యుత్తమ ప్లేయర్‌గా ఆశిశ్ రెడ్డి(పొచ్చెర) ఎంపికయ్యారు. గెలిచిన జట్టుకు ఎస్సై ప్రవీణ్ కుమార్, లింగారెడ్డిలు రూ.20 వేలతో పాటు కప్ అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ జట్టుకు రూ. 10 వేలు అందజేశారు.

వేతన బకాయిలు ఇప్పించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ఉట్నూర్‌రూరల్: 104 ఉద్యోగుల వేతన బకాయిలు ఇప్పించాలని 104 ఉద్యోగులు కోరారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2024 అక్టోబర్ వరకు ఆరు నెలలుగా వేతనాలు అందడం లేదన్నారు. అనేకసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు సమస్య విన్నవించినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 104 ఉద్యోగులు జాహెద్ అన్సారీ, వీరకేశవ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

భీంపూర్ సొసైటీ ఏర్పాటుకు తీర్మానం



తీర్మానం చేస్తున్న సభ్యులు

తాంసి: భీంపూర్ మండలానికి నూతనంగా ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు కోసం తాంసి సహకార సంఘం సభ్యులు తీర్మానం చేశారు. గురువారం వైస్ చైర్మన్ ధనుంజయ్ అధ్యక్షతన తాంసిలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 19 గ్రామాలతో నూతన భీంపూర్ ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుకు ఆమోదించినట్లు సీఈవో కేశవ్ తెలిపారు. సమావేశంలో సీనియర్ ఆడిటర్ లక్ష్మిప్రసన్న, ఆడిటర్ విజయ్ కుమార్, సీఈవో కేశవ్, పీఏసీఎస్ డైరెక్టర్లు ప్రతాప్, చంద్రన్న, సంతోష్ రెడ్డి, ప్రతాప్ పాల్గొన్నారు.